

# సుప్రీం తీర్పు వెంటనే రద్దు చేయాలి

## మాల మహానాడు నిరసన

**ఐ పోలవరం, ప్రభన్యూస్ :** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తక్షణమే రద్దు చేయాలని కోరుతూ మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఐ. పోలవరంలో నిరసన వ్యక్తం చేశారు. నాలుమహానాడు జాతీయ అధ్యక్షుడు పండు అశోక్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మరోసారి పునః పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై మాల్మహానాడు నాయకులు అంతా కలిసి సుప్రీంకోర్టులో తిరిగి ఫీల్ దాఖలు చేయడం జరిగిందన్నారు. గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు సుప్రీంకోర్టు తీర్పుకు నిరసనగా ఉద్యమాలు చేపట్టే ప్రణాళిక రూపొందిస్తున్నాం అన్నారు. కేంద్రంలో ప్రధాని మోడీ ప్రభుత్వంతో పాటు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకించే పార్టీలన్నింటిపై తాము ఉద్యమంచేస్తామన్నారు. రాష్ట్ర మాలమహానాడు ప్రధాన కార్యదర్శి పెయ్యల పరశురాముడు, జల్లా మహానాడు కార్యదర్శి రేవు శ్రీనివాసరావు, జల్లి శ్రీను, ఒడ్డి గౌతం, ఎలమంచిలి బాలరాజు, మట్ట గగనవీరుడు, పండు విజయ్కుమార్,మాదేటి శ్రీనివాసరావు, నల్ల సుబ్బారావు, జగడం సత్యనారాయణ,బొమ్మిడి అజయ్, గుత్తాల ప్రసాద్, ఉండు శివరాజులు పాల్గొన్నారు.

# ఆటోడ్రైవర్లకు రోడ్డుభద్రతా నియమాలపై అవగాహన



**మండపేట, ప్రభ న్యూస్ :** రోడ్డుభద్రతా నియమాలు ప్రతీ ఆటో డ్రైవర్ తప్పక పాటించాలని మండపేట రూరల్ సీఐ పి.దొరరాజు అన్నారు. మండలంలోని ఏడిదలో నిర్వహించిన రోడ్డుభద్రతా అవగాహన సదస్సులో సీఐ పాల్గొని పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సీఐ దొరరాజు మాట్లాడుతూ పరిమితికి మించి ప్రయాణీకులను తరలించరాదన్నారు. అదేవిధంగా ప్రతీ డ్రైవర్ తమ వాహనానికి సంబంధించిన రికార్డును తప్పనిసరిగా కూడా ఉంచుకోవాలన్నారు. అంతేకాక ఆటోలను అసాంఘిక కార్యకలాపాలకు, సారా, గంజాయివంటి వాటిని తరలించడానికి వినియోగించవద్దన్నారు. తెలిసి వినియోగించినా, తెలియక వినియోగించినా నష్టం డ్రైవర్లు భరించాల్సి ఉంటుందన్నారు. సారా, గంజాయి వంటి కేసుల్లో వాహనాలు దొరికితే ఆ వాహనాలను వెనక్కి తీసుకురావడం కష్టమన్నారు. ప్రతీ డ్రైవర్ ఈ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ సురేష్బాబు, ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# పట్టణంలో క్షుద్రపూజల కలకలం



**అమలాపురం, ప్రభన్యూస్ :** ప్రశాంతమైన అమలాపురం పట్టణంలో ఎప్పుడూ వినని క్షుద్రపూజల కథనాలతో ఒక్కసారిగా పట్టణ ప్రజలు ఉలిక్కిపడ్డారు. స్థానిక సుబ్రహ్మణ్యేశ్వరస్వామి గుడి ఎదురుగా ఉన్న ఇంటిముందు జరిగిన క్షుద్రపూజలు కలకలం సృష్టించాయి. స్థానిక ఇంటి యజమానులు తంగెళ్ళ సత్యనారాయణమూర్తి, మాణిక్యాలరావులు సోదరులు. వీరి ఇంటికి ఎవరో క్షుద్రపూజలు చేసారని అన్నాతమ్ముళ్ళు మంగళవారం పట్టణ పోలీసులకు పిర్యాదు చేసారు. సూదులతో గుచ్చి నిమ్మకాయలు, ఎర్రరంగు నీళ్ళు, కుంకుమ చల్లి ఇంటికి నల్లతాడుతో బంధించి కోడిగుడ్లు పగలగొట్టడంతో ఇది చూసిన స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. సుబ్రహ్మణ్యస్వామి గుడిలో అర్చకులుగా పనిచేస్తున్నవారే ఈ ఘాతుకానికి పాల్పడ్డారని సత్యనారాయణ కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. అమావాస్య కావడంతో చేతబడి చేసారని ఇంటి యజమానులు గట్టిగా నమ్ముతున్నారు. క్షుద్రపూజలు ఎవరు చేసారన్న దానిపై పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా తంగెళ్ళ సత్యనారాయణమూర్తి, మాణిక్యాలరావు, గుడిలోని అర్చకులు ఇరువర్గాలమధ్య 2007నుండి సివిల్ కేసులు కోర్టులో పెండింగ్లో ఉన్నట్లు సమాచారం.

# బలవంతపు వివాహంపై మహిళ ఫిర్యాదు

**ముమ్మిడివరం,ప్రభన్యూస్:** పరాయి వ్యక్తితో మాట్లాడుతున్నావనే నెపంతో అక్రమ సంబంధం అంటగట్టి తమ అత్తింటివారు,గ్రామపెద్దల సమక్షంలో బలవంతపు వివాహం చేయించారని ఓ వివాహిత మహిళ ముమ్మిడివరం పోలీసులకు పిర్యాదుచేసింది.దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉననాయి. ముమ్మిడివరం మండలం తానేలంక చిన్నపేటకు చెందిన మెల్లం దయామణి అదే గ్రామంలోని పాఠశాలలో స్వీపర్గా పనిచేస్తుంది. భర్త నాగార్జున కూడా అదేపాఠశాలలో వాచ్మెన్గా పనిచేస్తున్నాడు.అయితే మంగళవారం తెల్లవారుజామున తన ఉద్యోగ విషయమై వాకింగ్కు వెళుతున్న ఆ గ్రామానికి చెందిన పంచాయతీ వార్డుసభ్యుడు వివాహితుడైన ఇసుకపట్ల ఈశ్వర్కుమార్తో మాట్లాడుతుండగా అదిచూసిన అత్తింటివారు తనకు,అతనికి అక్రమసంబంధం అంటగట్టి పెద్దలసమక్షంలో తగువుపెట్టి తనకు,ఈశ్వర్కుమార్కు అంబేద్కర్ విగ్రహంవద్ద బలవంతంగా వివాహం జరిపించాలని దయామణి పోలీసులకు ఇచ్చిన పిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు ముమ్మిడివరం ఎస్ఐ డి.జ్వాలాసాగర్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

# మునిగిన చేలను పరిశీలించిన జిల్లా వ్యవసాయధికారి

**మామిడికుదురు, ప్రభన్యూస్:** మామిడికుదురు మండలం నగరం గ్రామంలో అధికవర్షాల కారణంగా మునిగినచేలను మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు పరిశీలించారు. డేటా సెంటర్ శాస్త్రవేత్త నంద కిషోర్, జ్యోతిర్మయి, రాజశేఖర్,మనోహర్లు కూడా పాల్గొన్నారు. శాస్త్రవేత్తల సిఫారుసు మేరకు వర్షపు నీరుదిగిన అనంతరం 20కేజీల యూరియా,20కేజీల పొటాషియం వేసుకోవాలని సూచించారు.తెగుళ్ల అరికట్టడానికి పలుసూచనలుచేశారు.అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఈ కెవైసి, ఈ క్రాప్ పంటనమోదును త్వరగా చేసుకోవాలని సూచించారు.ఏడిఏ రామ్మోహన్రావు,మండల వ్యవసాయ అధికారి మృధుల,గ్రామవ్యవసాయ సహాయకులు ఎన్.లలిత,బి.కావ్య,రైతులు పాల్గొన్నారు.



# 50లీటర్ల నాటుసారా పట్టివేత, వ్యక్తి అరెస్ట్



**మండపేట, ప్రభన్యూస్:** మండపేట మండలం వేములపల్లిలో నాటుసారా తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతనినుండి 50లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సీఐ పి.దొరరాజు తెలిపారు. మంగళవారం రూరల్ పోలీస్స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దీనికి సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. సాధారణ తనిఖీలో భాగంగా వేములపల్లిలో ఎస్ఐ డి.సురేష్బాబు సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన చిటికెన శ్రీను ద్విచక్రవాహనంపై సారాను తరలిస్తూ తమకు పట్టుపడ్డాడన్నారు. ఈ మేరకు నిందితుడు నుండి 50లీటర్ల నాటుసారా, దాన్ని తరలించడానికి వినియోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రూరల్ పరిధిలో ఎక్కడైనా సారా విక్రయాలు, అమ్మకాలు జరిగితే ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. అదేవిధంగా సారా అమ్మకాలు ఎక్కడ జరిగినా ప్రజల తమకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ నక్కా సత్యనారాయణమూర్తి, కానిస్టేబుల్ చిత్తూరు లక్ష్మణ్, వీరబోయిన చందు, పులగుర్త గంగరాజు, హోంగార్డు శ్రీను పాల్గొన్నారు.

# అక్రమ వసూలుపై ఫిర్యాదు

**ముమ్మిడివరం, ప్రభ న్యూస్ :** మండల మాలమహానాడు పేరిట కొంతమంది వ్యక్తులు పలువురినుండి అక్రమంగా సొమ్ములు వసూలుచేసారని ముమ్మిడివరం మాలమహానాడు, జేఏసీ నాయకులు మంగళవారం ముమ్మిడివరం పోలీసులకు పిర్యాదు చేసారు. గతనెల 21న భారత్ బంద్ పిలుపు మేరకు ముందురోజు కొంతమంది వ్యక్తులు ముమ్మిడివరంలోని ప్రైవేట్ ఆసుపత్రులు, వ్యాపారసంస్థలు, మార్కెటింగ్ యార్డు కార్యదర్శివద్ద సుమారు 70నుండి 80వేలు వరకు వసూలు చేసినట్లు వారు పిర్యాదులో పేర్కొన్నారు. సీసీకెమెరా పుటేజ్ల ఆధారంగా అక్రమ వసూళ్ళకు పాల్పడిన వ్యక్తులను గుర్తించామని వారిపై చర్యలు తీసుకోవాలని దేవరపల్లి ఏడుకొండలు, కాశి జగపతిరావు, మెండి కృష్ణబాబు, చీకురుమిల్లి శ్రీనివాసులు పిర్యాదులో పేర్కొన్నారు.

**పేరు మార్పు**

నేను, స్వాతి సత్తి (పాతపేరు) తండ్రి : కొవ్వూరి కృష్ణారెడ్డి డోర్నెం. 8-188, కుమ్మరి వీధి, అనపర్తి నేను నా ఇంటి పేరును స్వాతి కొవ్వూరి (కొత్తపేరు)గా మార్చుకున్నాను. ఇకనుండి నా పేరు స్వాతి కొవ్వూరి (కొత్తపేరు ) గా గుర్తించగలరు.

**దస్తవేజులు పోయినవి**

కొత్తపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ లో రిజిస్టర్ కాబడిన డాక్యుమెంట్ నెం. 1341/1984, మరొక డాక్యుమెంట్ నెం.1340/1973 లో గల ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు రెండు 29-08-2024 తేదీన జిరాక్స్ నిమిత్తం రావులపాలెం మండలం, ఈతకోట మా స్వగృహం నుండి కొత్తపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ కి తీసుకువెళ్ళే మార్గం మధ్యలో పడిపోయినవి దొరికిన వారు మాకు అందజేయగలరు.

**యర్రంశెట్టి వెంకటరమణ**
S/o. వెంకన్న, Door No :1-56, రావులపాలెం మండలం, మెయిన్ రోడ్డు ఈతకోట
Mob:9849695961,9441771154

**లింక్ డాక్యుమెంట్ పడిపోయింది**

నా తాలూకు అనగా ఉత్తరకంచి గ్రామం తాలూకు సర్వే నంబర్ 104/2లో మా ఇంటికి సమీపంలో గల య 0.081/2 సెంట్లు లేదా 4111/2 చ.గ.లు స్థలమునకు సంబంధించిన లింక్ డ్యాక్యుమెంట్ అనగా నా కుమారుడు యర్రల రాంబాబు తండ్రి పెంటయ్య పేరున నేదుళ్ల ధర్మరాజు వ్రాసి ఇచ్చిన ప్రత్తిపాడు స.రి.వారి ఆఫీసులో దస్తావేజు నంబర్ 409/1991 గా రిజిస్టర్ కాబడిన ది.11.02.1991 తేదీన క్రయ దస్తావేజు నేను ది.03.09.2024 తేదీన మా గ్రామమైన ఉత్తరకంచి నుంచి బస్లో ప్రత్తిపాడు ఆర్టీసీ బస్ స్టాండ్కు వచ్చి అక్కడ నుంచి నడుచుకుంటూ బ్యాంకుకు వెళ్తుండగా మార్గమధ్యంలో నా సంచిలోని లింక్ డ్యాక్యుమెంట్ జారిపడిపోయింది. ఈ డ్యాకుమెంట్ ఎవరికైనా దొరికిన యడల క్రింది అడ్రస్కు అందజేయాల్సిందిగా లేదా నా ఫోన్ నంబర్కు తెలియజేయాల్సిందిగా కోరి ప్రార్థించుచున్నాను.

**యర్రల అమ్మాజీ** , భర్త పెంటయ్య (లేటు)
డోర్ నెంబర్:3-126, ఉత్తరకంచి, ప్రత్తిపాడు మండలం
ఫోన్ నంబర్: 97012 92098

**అపెక్స్ ఫ్రోజెన్ ఫుడ్స్ లిమిటెడ్**
(CIN L15490AP2012PLC080067)
నమోదిత కార్యాలయం, 3-160, పనసపాడు, కాకినాడ.
కాకినాడ జిల్లా - 533 005, ఆంధ్రప్రదేశ్.
కార్యాలయం: +91 884 2383902-4 (3 లైన్లు), ఫ్యాక్స్: +91 884 2383905-6
వెబ్సైట్: www.apexfrozenfoods.in

**12వ వార్షిక సర్వసభ్య సమావేశం యొక్క నోటీసు**
**బుక్ క్లోజర్, ఇ-ఓటింగ్ సమాచారం**

అపెక్స్ ఫ్రోజెన్ ఫుడ్స్ లిమిటెడ్ ("కంపెనీ") యొక్క వాటాదారుల 12వ వార్షిక సర్వసభ్య సమావేశం (AGM), AGM నోటీస్లో పేర్కొన్న విధంగా వ్యాపారాల లావాదేవీలు చేయడానికి 27-09-2024 (శుక్రవారం) ఉ॥ 10.00 గం॥కు వీడియో కాన్ఫరెన్స్ (VC) / ఇతర ఆడియో విజువల్ మీన్స్ (OAVM) ద్వారా కంపెనీల చట్టం, 2013 యొక్క వర్తించే నిబంధనలు మరియు దాని కింద చేసిన నియమాలకు అనుగుణంగా ఉమ్మడి వేదిక వద్ద వాటాదారుల భౌతిక ఉనికి లేకుండా, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ('MCA') జారీ చేసిన సర్క్యులర్ నెంబర్ 05-05-2020, 2/2022, 05-05-2022, 10/2022 తేది.28-12-2022 (సమిష్టిగా 'MCA సర్క్యులర్లు') మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (SEBI) జారీ చేసిన సర్క్యులర్ నెం SEBI/HO/CFD/CMD2/CIRP/P/2022/62 తేదీ 13-05-2022 మరియు (SEBI) సర్క్యులర్ నెం SEBI/HO/CFD/PoD-2/P/CIR/2023 తేదీ 05-01-2023 (సమిష్టిగా 'సెబీ సర్క్యులర్స్') మరియు సంబందించిన ఇతర సర్క్యులర్లకు అనుగుణంగా ఏర్పాటు చేసారు.

12వ "AGM" నోటీసు మరియు 2023-24 వార్షిక నివేదికలు కంపెనీ వెబ్సైట్ (www.apexfrozenfoods.in) లో, స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్సైట్ (www.bseindia.com మరియు www.nseindia.com)లలో మరియు CDSL వెబ్సైట్ (www.evotingindia.com) లలో లభిస్తుంది. 02 సెప్టెంబర్ 2024న కంపెనీ/డిపాజిటరీ పార్టిసిపెంట్స్/ఆర్టిఎతో రిజిస్టర్ చేయబడిన ఇమెయిల్లు ఎలక్ట్రానిక్ పద్ధతిలో సభ్యులకు AGM సమావేశ నోటీసుతో పాటు FY 2023-24 వార్షిక నివేదిక పంపబడిందని సభ్యులు గమనించవచ్చు.

కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 91 ప్రకారం, సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 లోని రెగ్యులేషన్ 42 ప్రకారం, కంపెని సభ్యుల రిజిస్టర్లు మరియు కంపెనీ షేర్ ట్రాన్స్ఫర్ బుక్స్, 21-09-2024 (శనివారం) నుండి 27-09-2024 (శుక్రవారం) (రెండు రోజులు కలుపుకొని), వార్షిక సర్వసభ్య సమావేశం మరియు AGM వద్ద ప్రకటింబడనున్న ఆర్థిక సంవత్సరం 2023-24 ఈక్విటీ వాటాలపై డివిడెండ్ కొరకు వాటాదారుల అర్హతను నిర్ధారించుటకు మూసివేయబడతాయి.

సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్ 2015 మరియు కంపెనీ యాక్ట్ 2013 లోని సెక్షన్ 108 ప్రకారం రూపొందించిన నిబంధనలకు అనుగుణంగా, 20-09-2024 (శుక్రవారం) నాటికి భౌతిక లేదా డీమెటీరియలైజ్ రూపంలో వాటాలను కలిగి ఉన్న కంపెనీ సభ్యులు, వార్షిక సర్వసభ్య సమావేశం నోటీసులో పేర్కొన్న అన్ని తీర్మానాలపై సిడిఎస్ఎల్ అందించే ఇ-ఓటింగ్ సేవల ద్వారా ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఓటు వేసే సౌకర్యం ఇవ్వబడింది. అదనంగా, సంస్థ AGM సమయంలో ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని కూడా ఇవ్వబడుతుంది.

ఇ-ఓటింగ్ వ్యవధి 24-09-2024 (మంగళవారం) ఉ॥ 9:00 గం॥కు ప్రారంభమవుతుంది మరియు 26-09-2024 (గురువారం) సా॥ 5:00 గం॥కు ముగుస్తుంది.

VC/OAVM, రిమోట్ ఈ-ఓటింగ్ మరియు AGM సమయంలో E-ఓటింగ్ ద్వారా AGMలో పాల్గొనే వివరణాత్మక ప్రక్రియతో పాటు లాగిన్ ఆధారాలు 12వ AGM నోటీసులో అందించబడ్డాయి.

బోర్డు ఉత్తర్వు ద్వారా
అపెక్స్ ఫ్రోజెన్ ఫుడ్స్ లిమిటెడ్ తరుపున
సం/-
కె. సత్యనారాయణమూర్తి
ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్

తేది: 03-09-2024
స్థలం: కాకినాడ